క్లుప్తంగా

ఆధ్యాత్మికతతో మనోవికాసం



ప్రసాదాలు పంచుతున్న వాసవి గ్లోబల్ స్పిరిచ్యువల్ కౌన్సిల్ చైర్మన్ బందారు జైప్రతాప్‌కుమార్

పొందూరు: ఆధ్యాత్మికతతో మనోవికాసమని వాసవి గ్లోబల్ స్పిరిచ్యువల్ కౌన్సిల్ చైర్మన్ బందారు జైప్రతాప్ అన్నారు. స్థానిక మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రసాద వితరణ చేస్తూ మాట్లాడారు. శివరాత్రి సందర్భంగా 102 శివాలయాల్లో అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించామన్నారు. సంస్థ ఆధ్వర్యంలో సేవా ఉత్సవ్, సేవ్ టెంపుల్స్ నినాదంతో ప్రతి ఆర్య వైశ్యుడు తమ పుట్టిన రోజు, పెళ్లిరోజు, పిల్లల పుట్టిన రోజు, వ్యాపారం ప్రారంభించిన రోజు ఇలాంటి సుభ దినాలను ఎంచుకుని మంచి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండలం ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు బందారు కృష్ణారావు, వాసవి గ్లోబల్ స్పిరిచ్యువల్ కౌన్సిల్ సభ్యుడు బుడ్డెపు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పూసర్ల కృష్ణ, బుడ్డెపు శ్రీరామ్మూర్తి, ఉంద్రాళ్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సీఐ వేణుగోపాలరావు

కొత్తూరు: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీ మైదానంలో స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్‌బాల్ టోర్నమెంట్‌ను సీఐ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామీణ యువత ఇటువంటి టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను తెలుసుకోవచ్చన్నారు. విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం సముచిత స్థానం ఇస్తుందన్నారు. ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న విష్ణుమూర్తి

ఎల్.ఎన్.పేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి అన్నారు. మండలంలోని యంబరాం గ్రామంలో జగనన్న చెప్పారంటే.. చేస్తారంతే.. కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పెనుమజ్జి విశ్వేశ్వరరావు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సందడిగా డీపీఎల్ క్రికెట్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న డీపీఎల్ సీజన్–5 క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. గడిచిన నాలుగేళ్లుగా ప్రతీ శివరాత్రికి డే అండ్ నైట్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి పోటీలు జరుగుతున్నాయి. 32 జట్లు పాల్గొన్నాయి. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మైదానానికి వచ్చి మ్యాచ్‌లను తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాత్రి అంతా మ్యాచ్‌లు నిర్వహిస్తామని, వేకువ జామున ఫైనల్ మ్యాచ్ ఉంటుందని టోర్నీ నిర్వహిస్తున్న కమిటీ ప్రతినిధులు రాము, డేవిడ్ తదితరులు తెలిపారు. టోర్నమెంట్ ప్రశాంతగా, క్రమశిక్షణగా పూర్తిచేయాలని నిర్వాహకులకు కృష్ణచైతన్య సూచించారు. ఎంపీపీ ఆరంగి మురళి, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, ముద్దాడ బైరాగినాయుడు, అవ్వ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

మోళియాపుట్టి: పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని పద్మావతి యూనివర్సిటీ ప్రొఫెసర్ పత్రి తులసి అన్నారు. మండలంలోని పెద్దమడి గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రొఫెసర్ మాట్లాడుతూ శత శాతం సాధించడంతోపాటు మంచి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. అదే విధంగా మంచి ఆహార అలవాట్లు అలవరుచుకోవాలన్నారు. పబ్లిక్ పరీక్షలంటే భయపడవొద్దన్నారు. ఎంఈఓ పద్మనాభం, వైస్ ప్రిన్సిపాల్ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



పొందూరు: బొట్లపేటలోని ఎంల్ల మల్లికార్జునస్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



ఆమదాలవలస రూరల్: అక్కులపేటలో సత్యసాయి మందిరంలో రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు



జలుమూరు: శ్రీముఖలింగం ఆలయ ఆవరణలో ఉన్న భక్తులు



బూర్జ: బూర్జ ఉమామహేశ్వర ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

శివోహం



సరుబుజ్జిలి: పెద్దపాలెం సమీపంలోని భ్రమరాంబికాసమేత మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. మహిళలు రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగారం చేశారు. పలు ఆలయాల వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీముఖలింగం ఆలయాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



హిరమండలం: దుర్గలాపురంలో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు



పాతపట్నం: నీలకంఠేశ్వర ఆలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: ఓం శాంతి ధ్యాన మందిరంలో శివలింగాన్ని పూజిస్తున్న బ్రహ్మకుమారీలు, భక్తులు



పాతపట్నం: కొండ మీద ఉన్న జోగీశ్వరాలయం వద్ద బారులు తీరిన భక్తులు



సారవకోట: సోమనాదీశ్వర స్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



సారవకోట: అంగూరులోని కుంభేశ్వర స్వామి ఆలయం వద్ద క్యూలో ఉన్న భక్తులు



జలుమూరు: శ్రీముఖలింగేశ్వర స్వామి సేవలో పలాస ఆర్డీఓ భరత్ పట్నాయక్, ఏసీ ప్రసాద్ పట్నాయక్



సరుబుజ్జిలి: పురుషోత్తపురం ఉమాకామేశ్వరస్వామి ఆలయంలో క్షీరాభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు



నరసన్నపేట: సంతపేట వద్ద భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద క్యూలో ఉన్న భక్తులు



నరసన్నపేట: గోరువాని చెరువులో ఉన్న పరమేశ్వరుని విగ్రహానికి పూజలు చేస్తున్న భవానీపురానికి చెందిన యువజన సంఘం ప్రతినిధులు



మోళియాపుట్టి: చాపర శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు



పెద్దపేటలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- పలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు ప్రారంభం
- ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటుకు శంకుస్థాపన

బూర్జ: గ్రామ సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే సేవలు అందజేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పెద్దపేటలో రూ.40.00 లక్షల నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కొత్తపూరులోరూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.8.60 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇంటింటికీ కుళాయిలను ప్రారంభించారు. జగన్నాథపురంలో రూ.41 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ఇంటింటికీ మంచినీటి కుళాయిలకు శంకుస్థాపన చేశారు. జగన్నాథపురంలో రూ.10 లక్షలతో నిర్మించిన రోడ్డు, ఏపీపేటలో రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. కొల్లివలస (శ్రీకాకుళం-పాలకొండ) రోడ్డు నుంచి తోటవాడ, అయ్యవారిపేట, అన్నంపేట వరకు రూ.2 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తోటవాడ జెడ్పీ హైస్కూల్‌లో రూ.45 లక్షలతో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను ప్రారంభించారు. ఓ.వి.పేటలో రూ.51 లక్షలతో నాడు-నేడులో భాగంగా నిర్మించిన పాఠశాలను ప్రారంభించారు. అన్నంపేటలో జగనన్న కాలనీ లబ్ధిదారులు 37 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్, మండల కన్వీనర్ల కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, సర్పంచ్‌లు సూర ఆనందరావు, మెట్ట అమ్మాజమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ వి.గోవిందరావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు పాల్గొన్నారు.



కొత్తపూరులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

మహిళా సాధికారతకు పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్

పోలాకి: మహిళా సాధికారతకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ చేయూత సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం మీకే ఉందని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వంలో మీకు ఏం మేలు జరిగిందో కుటుంబ సభ్యులతో ఒకసారి చర్చించాలన్నారు. ఒకవేళ గతంలో మీలో ఎవరైనా జగన్‌కు మద్దతు పలకకపోయినా, ఎక్కడైనా వివక్ష చూపించారా లేదా..? అన్నది కూడా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో రూ.152 కోట్లు నాలుగు విడతల్లో చేయూత ద్వారా అందించామని, పోలాకి మండలంలో రూ.40.6 కోట్లు అందించినట్లు వివరించారు. పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాలుగా మేలుచేసిన నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. ఐదేళ్లలో మీ బ్యాంక్ ఖాతాల్లో జమ అయిన నగదే అందుకు ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ దమయంతి, పార్టీ మండలఅధ్యక్షుడు కణితి కృష్ణారావు, ఎంపీడీఓ ఉషశ్రీ, ఏపీఎం రాజారావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



సీఎం జగన్ వెంట నిలిచేందుకు మేము సిద్ధం అంటూ చేతులెత్తి మద్దతు తెలుపుతున్న మహిళలు

గడపగడపకూ సంక్షేమం



లబ్ధి పత్రాలను అందిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ

కొత్తూరు: మండలంలోని 27 గ్రామ సచివాలయాల పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ వలంటీర్లు గడపగడపకు సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఓంద్రుజోలలో పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మెట్టూరు బిట్-1 ఆర్‌ఆర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్లల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే కరపత్రాలను అందజేశారు.



సంక్షేమ పథకాల పత్రాలను అందజేస్తున్న బూర్లె శ్రీనివాసరావు

ఘనంగా మహిళా దినోత్సవం



విద్యార్థుల తల్లులను సత్కరిస్తున్న మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయిలు

నరసన్నపేట: మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు సాదు రుద్రమదేవి అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్తమ ప్రతిభ చూపుతున్న విద్యార్థినుల తల్లులను సత్కరించారు.ప్రతీ తల్లి తన బిడ్డలను అగ్ర భాగాన నిలిపేందుకు ఎంతో కృషి చేస్తుందని రుద్రమదేవి అన్నారు. ప్రస్తుత పోటీ సమాజంలో తల్లుల పాత్ర మరింతగా పెరిగిందన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పైడి ప్రవీణతో పాటు కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సామాజిక కార్యకర్తలు ఉండవల్లి రమాదేవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే కార్యక్రమంలో భాగంగా మండలంలోని లోకొండలో శుక్రవారం పర్యటించారు. గ్రామ వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల బ్రోచర్లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాల అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ, సర్పంచ్‌లు వి.చిరంజీవి, బూడి అప్పన్న, ఎంపీటీసీ వంగపల్లి చిన్నారావు, పీఏసీఏస్ డైరెక్టర్ ఎ.భాస్కరరావు, పార్టీ నాయకులు ఎం.రామారవు, వి.నర్సింహరెడ్డి, రెడ్డి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సం

నరసన్నపేట: మండలంలోని ముషిడిగట్టులో సన్యాసమ్మ పేరంటాల తల్లి ఆలయ 71వ వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పేరంటాలకు ముగ్గురాటలు సమర్పించారు. గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఓటు ముఖ్యమేనన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల కోడ్ త్వరలో రానుందని ఇలోగా చెప్పాడంటే చేస్తాడంతే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోనూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, శంకరబాబు, కె.బాబూరావు, ఇప్పై షణ్ముఖరావు, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, నిక్కు కృష్ణారావు, బోర శ్రీరామమూర్తి, నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ, గొర్లె ఢిల్లీరావు, రావాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఆలయానికి తాగునీటి సదుపాయం

సారవకోట: మండల కేంద్రంలోని కొండపై ఉన్న మండలాదీశ్వర స్వామి ఆలయానికి శాశ్వత తాగునీటి సదుపాయాన్ని గొర్రిబంద గ్రామానికి చెందిన పోతుమహంతి మహేశ్వరరావు, సారవకోటకు చెందిన సత్యనారాయణ పట్నాయక్ ఏర్పాటు చేశారు. భూ ఉపరితలం నుంచి సుమారు 800 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ శివాలయానికి గురువారం రాత్రి శాశ్వత తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. కొండ కిందన బోరు ఏర్పాటు చేసి, పైకి పైపుల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు.



మండలాదీశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన తాగునీటి సదుపాయం

కాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని గృహనిర్మాణశాఖ ఏఈ కె.రమేష్ లబ్ధిదారులకు సూచించారు. సుమంతాపురంలో ఇళ్ల నిర్మాణం పనులను శుక్రవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని, త్వరలోనే గృహప్రవేశాలు చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు స్థాయిలను గుర్తించి బిల్లులు చెల్లించటం జరుగుతుందన్నారు.